క్లుప్తంగా

ఆలయ భూమికి వేలంపాట

కూనవరం: మండల కేంద్రంలోని పట్టాభి సీతా రామ చంద్ర స్వామి వారి ఆలయానికి సంబంధించిన భూమిని 2024–25 సంవత్సరం కౌలు నిమిత్తం శనివారం ఆలయ నిర్వాహకులు వేలంపాట నిర్వహించారు. స్థానిక రైతు చదలవాడ ప్రతాప్ రూ.1.50 లక్షలకు వేలంపాట దక్కించుకున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు


పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

రాజవొమ్మంగి: మండలంలో పాఠశాల స్థాయిలో శనివారం నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు ప్రతిభకనబర్చినట్టు ఎంఈవో సత్యనారాయణదొర తెలిపారు. యంత్రాంగం ఆదేశాల మేరకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో ఎంపికైన వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. ఎంపీడీవో యాదగిరీశ్వరరావు, ఎంఈవో–2 సూరయ్యరెడ్డి, సీఆర్పీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం


వంతాల గ్రామంలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ కళ్యాణి, సర్పంచ్ పద్మ

జి.మాడుగుల: మండలంలో వంతాల పంచాయతీ కేంద్రంలో శనివారం 100 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ కళ్యాణి, సర్పంచ్ జి.పద్మ భూమిపూజ నిర్వహించారు. వంతాల గ్రామంలో అందుబాటులో రహదారి రానుండడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వైస్ సర్పంచ్ తిరుపతమ్మ, వార్డు సభ్యులు చిన్న, అన్నపూర్ణ, జయసుధ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలో సమస్యలపై చర్చ


తోటపుట్టులో మాట్లాడుతున్న సర్పంచ్ రమేష్

ముంచంగిపుట్టు: మండలంలో గల సుజనకోట పంచాయతీ తోటపుట్టు గ్రామంలో శనివారం సర్పంచ్ రమేష్ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. పంచాయతీలో నెలకొన్న సమస్యలపై శాఖల వారీగా చర్చలు జరిపారు. స్వచ్ఛతా హి సేవ, పీఎం జన్‌మన్ హౌసింగ్‌పై ప్రజలకు తెలియజేశారు. ప్రజల నుంచి సమస్యలపై వినతులు స్వీకరించారు.లక్ష్మీపురం పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ త్రినాథ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించి, పలు సమస్యలపై చర్చించారు.వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు విశ్వేశ్వరరాజుకు అభినందనలు


పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజును అభినందిస్తున్న నరసింగరావు

దుంబ్రిగుడ: వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజుని అరకు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పాంగి నరసింగరావు శనివారం చింతపల్లి కాఫీ గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ జిల్లాలోని పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తమతో పాటు అరకు నియోజకవర్గంలోని యువత ముందుకు ఉంటుందని ప్రకటించామన్నారు.

30న చలో కలెక్టరేట్

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో మండల కార్యదర్శి కె.శంకరరావు తదితరులు చలో కలెక్టరేట్ కార్యక్రమం పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని, పీఎఫ్,ఈఎస్ఐ బోనస్ సెలవులు కల్పించాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేత శ్రీను, కార్మికులు సాధురాం, బాలన్న, సిద్దేశ్వరరావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


అరకులోయలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు


అనంతగిరిలో కొత్తమ్మతల్లిని మొక్కుకుంటున్న నాయకులు


ముంచంగిపుట్టులో దుర్గమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న పార్టీ నేతలు


హుకుంపేట మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు


అడ్డతీగలలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ అనంత బాబు, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

బాబువి కుట్ర రాజకీయాలు

- చంద్రబాబుకు సద్బుద్ధి ప్రసాదించాలని ఆలయాల్లో పూజలు
- తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

అరకులోయటౌన్: తిరుపతి శ్రీవారి ప్రసాదాన్ని అప్రతిష్ట పాలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించు స్వామీ అంటూ వేడుకొని వైఎస్సార్‌సీపీ నాయకులుఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు ఆలయాలను శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు దర్శించుకున్నారు. దేవదేవుడి ప్రసాదంపై అపనిందనలు మోపిన చంద్రబాబుకు దేవుడు సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ పూజలుచేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వందరోజులు పైబడినా చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఒక్కటి కూడా అమలుచేయలేదన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఒక్కటి కూడా అమలుచేయక ప్రజలను మభ్యపెట్టడానికి వైఎస్సార్‌సీపీపై తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు చేస్తున్నారన్నారు. తిరుమల లడ్డూపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు హిందువులు మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. దేవునిపై రాజకీయం చేయడం దారుణమన్నారు. కుట్ర రాజకీయాలకు కేరాఫ్ చంద్రబాబు అని... అబద్ధాలు నిజంగా..నిజాలను అబద్ధంగా ప్రచారం చేయడంలో ఆయన సరిసాటు ఎవరూ లేరన్నారు. రాష్ట్రంలో అరచాక పాలన సాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో ఎటువంటి అభివృద్ధి, సంక్షేమ లేకపోవడంతో గ్రామాల్లో పార్టీ నాయకులను ప్రజలు నిలదీస్తుండడంతో ఏమీ చేయలేక కుట్ర రాజకీయాలకు తెరతీస్తున్నారన్నారు. చంద్రబాబు వ్యాఖ్యాలతో తిరుముల లడ్డూను అపవిత్రం చేశారంటూ, ఆంధ్ర రాష్ట్ర పరువును చంద్రబాబు తీస్తున్నారంటూ ధ్వజమెత్తారు. తిరుమలకు వెళ్లేందుకు సన్నద్ధమైన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని డిక్లరేషన్ పేరుతో అడ్డుకోవడం నీచ రాజకీయాలకు నిదర్శనమని వారు విమర్శించారు. రాజకీయ దురుద్దేశంతోనే కూటమి నాయకులు లడ్డూ వివాదం తెరపైకి తెచ్చి కోట్లాది భక్తుల మనోభావాలు దెబ్బతీశారని ధ్వజమెత్తారు. రాజకీయ లబ్ధి కోసం పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంపై చంద్రబాబునాయుడు తప్పుడు ప్రచారం చేయటం ముమ్మాటికీ తప్పు అని ధ్వజమెత్తారు. నిత్యం అబద్దాలను మూటగట్టుకుంటున్న చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని స్వామి వారిని వేడుకున్నారు.


నల్లగొండలో ఆలయం వద్ద రాజులమ్మ, నాయకులు

స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ చటారి జానకమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, మహిళ అధ్యక్షురాలు బంగురు శాంతి, నాయకులు సింహాచలం, లింగు, లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి(అరకులోయ రూరల్): కాశీపట్నంలోని కొత్తమ్మతల్లి దేవాలయంలో జరిగిన పూజల్లో మండల పార్టీ అధ్యక్షుడు స్వామి, ఎంపిటీసీ సభ్యురాలు మితుల, నాయకులు గంగన్నదొర, సూర్యనారాయణ, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: స్థానిక దుర్గమ్మ తల్లి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు, ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, ఎంపీటీసీ సభ్యులు సుబ్బలక్ష్మీ, కమల, గణపతి, నోబ్బో, సర్పంచులు భాగ్యవతి, నీలకంఠం, గంగాధర్, నాయకులు మూర్తి, గాసిరావు, అర్జున్, సన్యాసిరావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


కూనవరం శివాలయంలో పూజలు చేసేందుకు వెళ్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు


రాజవొమ్మంగిలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న నేతలు

హుకుంపేట: స్థానిక మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో జరిగిన పూజల్లో మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, మండల పార్టీ గౌరవ అధ్యక్షుడు గండేరు చినసత్యం, సర్పంచ్‌లు లక్ష్మయ్య, చిన్నయ్య, ఎంపీటీసీ సభ్యుడు హరి, నాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: గాంధీనగర్‌లోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన పూజల్లో మండల పార్టీ అధ్యక్షుడు సుర్మని మత్స్యకొండంనాయుడు, ఎంపీటీసీ సభ్యులు మత్స్యరాస విజయకుమారి, గబ్బాడి సన్యాసిదొర, సర్పంచ్ రాంబాబు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామకృష్ణ, నాయకులు లక్ష్మణ్‌పడాల్, బాలయ్యపడాల్, పండన్న, సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని పలు ఆలయాల్లో జరిగిన పూజా కార్యక్రమాల్లో చింతపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్, జె.రాజులమ్మ, వైస్ ఎంపీపీ వెంకటరమణ, నాయకులు లక్ష్మి, అచ్యుత్, కళ్యాణి, సత్యనారాయణ, సుధాకర్, సర్పంచ్ సెగ్గే సూరిబాబు తదితరులు పాల్గొన్నారు


వీఆర్ పురం శ్రీరామగిరి సీతారామస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

కూనవరం: స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు విజయ, నాయకులు ఆవుల మరియాదాస్, కన్వీనర్ కోటేశ్వరరావు, గంగాధర్, వెంకట్రామారావు, పూర్ణానందం, బాబు, కొండ రావు, భరతమూర్తి, మోహన్‌రావు, సునీత, పాపారావు, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: సుందర సీతారామస్వామి ఆలయంలో జరిగిన పూజల్లో వైస్ ఎంపీపీ ముత్యాల భవానీ, ఎంపీటీసీ సభ్యురాలు బంధం విజయలక్ష్మి, సర్పంచ్‌లు రామారావు, నరసమ్మ, వశారద, జేసీఎస్ మండల కన్వీనర్ సత్యనారాయణ, యువజన విభాగ మండల అధ్యక్షుడు బాలు, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు గంగులు, రాము, రేవు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: స్థానిక వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జరిగిన పూజ కార్యక్రమాల్లో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్‌లు శివ, మురళీకృష్ణ, నాయకులు దుర్గాప్రసాద్, రాజుబాబు, రాంబాబు, ముసలయ్య, శాంతకుమారి, కుశరాజు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: స్థానిక మాతృశ్రీ కనకవర్షిణీ గంగాలమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు సత్తి సత్యనారాయణ రెడ్డి, ఎంపీపీ సార్ల లలిత కుమారి, వైస్ ఎంపీపీ లక్కొండ రవికుమార్, మండల కో–ఆప్షన్ సభ్యుడు ధర్మరాజు, నాయకులు బాబీ, గంగరాజు, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, లింగారెడ్డి, సునీల్ రెడ్డి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెం: స్థానిక వినాయకుని గుడిలో జరిగిన పూజా కార్యక్రమంలో పార్టీ మహిళా కార్యదర్శి పార్వతీ, నాయకులు విజయశాంతి, స్వప్న, రాధ తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: ఇందుకూరుపేట రామాలయంలో జరిగిన పూజల్లో ఎంపీపీ కుంజం మురళీ, వైస్‌ఎంపీపీ మురళీ, బాబ్జి, సత్యనారాయణ, పెద్దబ్బు, శ్రీను, లక్ష్మణ్, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చలేక చంద్రబాబు కుట్ర రాజకీయం

అడ్డతీగల: ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చలేక ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల లడ్డూ వివాదం సృష్టించి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్సీ అనంత బాబు, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు అడ్డతీగలలోని పవనగిరి క్షేత్రంలో వేంచేసిన వేంకటేశ్వరస్వామి వారు పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల లడ్డూ తయారీలో కల్తీ జరిగిందంటూ తప్పుడు ప్రచారం నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, కూటమి నాయకులకు స్వామి తగిన బుద్ధి చెప్పాలని వేడుకున్నారు. ప్రజలను మోసం చేస్తూ దేవ దేవుని లడ్డూ ప్రసాదంపై అవాకులు చవాకులు మాట్లాడడం వల్ల భవిష్యత్‌లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

గంగవరం: స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ పూజలు చేశారు. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు అప్పలరాజు, ఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం, వైస్ ఎంపీపీ గంగాదేవి, రామతులసి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు, రఘునాథ్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.


మారేడుమిల్లి గంగాలమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న పార్టీ శ్రేణులు


మోతుగూడెంలో పూజలు చేస్తున్న పార్టీ నాయకులు


గంగవరంలో పార్టీ నాయకుల పూజలు


జి.మాడుగులలో పూజలు చేస్తున్న ఎంపీటీసీ, సర్పంచ్, నాయకులు


ఇందుకూరుపేట రామాలయంలో పూజలు చేస్తున్న నాయకులు

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



మారేడుమిల్లి, దుంబ్రిగుడలో సీమంతం కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీపీ లలితకుమారి సర్పంచ్ హరి, వైస్ ఎంపీపీ ఆనంద్ తదితరులు

మారేడుమిల్లి: మండల కేంద్రంలోని పీహెచ్‌సీ వద్ద ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ సార్ల లలితకుమారి మాట్లాడుతూ గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పౌష్టికాహారంతోనే ఆరోగ్యం కలుగుతుందన్నారు. అనంతరం సామూహిక సీమంతాలు నిర్వహించారు. సీడీపీవో ప్రసన్న విశ్వనాథ్, సర్పంచ్ కొండ జాకబ్, వైస్ సర్పంచ్ బొడ్డెటి వీరబాబు, ఎంపీడీవో జయంతి, డాక్టర్లు శిరిషా పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: మండలంలోని కంద్రుమ్ పంచాయతీ కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కె.హరి, వైస్ ఎంపీపీ శెట్టి ఆనంద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.

అనంతరం సామూహిక సీమంతం కార్యక్రమం నిర్వహించారు. నేర నిరోధక రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు కృష్ణకుమారి, మాజీ సర్పంచ్ ఆనంద్, పంచాయతీ కార్యదర్శి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐల బాధ్యతల స్వీకరణ


వై.రామవరం ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరిస్తున్న రామకృష్ణ

వై.రామవరం: వై.రామవరం ఎస్‌ఐగా బి.రామకృష్ణ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్‌ఐగా పనిచేసిన ఎం.సంతోష్‌కుమార్ వి.ఆర్.పురం బదలీ అయ్యారు. గంగవరం ఎస్‌ఐగా పనిచేసిన రామకృష్ణ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.


అడ్డతీగల ఎస్‌ఐ వినోద్

అడ్డతీగల: అడ్డతీగల పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐగా జి.వినోద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.

ఇప్పటి వరకూ ఇక్కడ ఎస్‌ఐగా పనిచేసిన అప్పలరాజుని ఎస్బీ విభాగానికి బదిలీ చేశారు.ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయా మండలాల్లో ఎస్‌ఐలుగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ, వినోద్‌లు వేర్వేరుగా విలేకరులతో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామన్నారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

వలంటీర్లపై ప్రభుత్వం నిర్లక్ష్యం


మాట్లాడుతున్న నాయకుడు వెంకట్


ఎటపాక: అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గ్రామ వలంటీర్లను నిర్లక్ష్యం చేసిందని సీఐటియూ జిలా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ విమర్శించారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సచివాలయ వ లంటీర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ వలంటీర్లను విధుల్లోకి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించి పెండింగ్ వేతనాలు అందజేయాలన్నారు.ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వలంటీర్‌కు నెలకు రూ.10వేల వేతనం చెల్లించాలని, నాలుగు నెలలకు పెండింగ్ వేతనం రూ.40వేలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వలంటీర్ల మండల కమిటిని ఎన్నిక చేశారు. అధ్యక్షుడిగా కొండబాబు, కార్యదర్శిగా కుమార్, మరో 9మంది సభ్యులను ఎన్నుకున్నారు. గ్రామ, వార్డు వలంటీర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు జాని, పీఎస్ఎం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఐవి, ఐద్వా జిల్లా కార్యదర్శి పద్మ, శ్రీనివాసరావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల సేవలు మరువలేనివి


కళాశాలలో భగత్‌సింగ్, జాషువా చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

అరకులోయటౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర, తెలుగు విభాగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన భగత్ సింగ్, గుర్రం జాషువా జయంతి వేడుకల్లో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్, సాహితీవేత్త గుర్రం జాషువ వంటి మహనీయుల సేవలు మరువలేనివన్నారు. అనంతరం జరిగిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కళాశాలలోని వాటర్ ట్యాంక్‌ను శుభ్రం చేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పుష్పరాజ్, అధ్యాపకులు విజయలక్ష్మీ, నాగబాబు, మొష్యా, అనిత కుమారి, సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి ఉద్యోగుల సమస్యలు


నూతన కార్యవర్గంతో ప్రధాన కార్యదర్శి ప్రకాష్‌కుమార్

రంపచోడవరం: మండల కేంద్రంలో రంపచోడవరం ఐటీడీపీ డివిజన్ ఏపీఈవో, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ల సంఘం సమావేశం శనివారం జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏపీ ఎంప్లాయిస్ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూపర్‌వైజర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పి.ప్రకాష్‌కుమార్ మాట్లాడుతూ దసరా కానుకగా ఐఆర్ విడుదల చేయాలని, ఏజెన్సీ ఐసీడీఎస్ ఉద్యోగుల బదిలీల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరినట్టు తెలిపారు.

జీతం బిల్లు నేరుగా ట్రెజరీకి జమ అయ్యే పాత పద్ధతిని పునరుద్ధరించాలని కోరారు.ఐసీడీఎస్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రంపచోడవరం డివిజన్ సూపర్‌వైజర్ల నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. సంఘం అధ్యక్షురాలిగా పల్లి అరుణలత, కార్యదర్శిగా గొర్లె కుసుకుమారి, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ


మొక్కలు నాటుతున్న ఎంపీడీవో వెంకటేష్, ప్రజాప్రతినిధులు

అరకులోయ రూరల్: మొక్కలు నాటడంతోనే పర్యావరణ పరిరక్షణ ఉంటుందని ఎంపీడీవో వెంకటేష్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం ఎంపీటీసీ సభ్యులతో కలిసి కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని , విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తేనే పర్యవరణ మరింత కాపడుకోగలమన్నారు. వైస్ ఎంపీపీ రామన్న, ఎంపీటీసీ సభ్యులు దురియా ఆనంద్‌కుమార్, రాంచందర్, సత్రుగున్, నాయకులు రామ్మూర్తి, నొబో, పూర్ణ, ఉపాధి హామీ పథకం ఈసీ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

గృహాలు త్వరితగతిన పూర్తి చేయాలి



జీకేవీధిలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు. పక్కన సర్పంచ్ సుభద్ర , లబ్బర్తి గ్రామసభలో ప్రజాప్రతినిధులు

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలోని సర్పంచ్ సుభద్ర అధ్యక్షతన శనివారం నిర్వహించిన మన ఇల్లు– మన గౌరవం కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అర్హులందరికీ గృహాలు కల్పించడమే లక్ష్యమన్నారు. వివిధ కారణాల వల్ల 2016 నుంచి అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలను సత్వరమే పూర్తి చేయాలనేది ప్రధాన ఉద్దేశ్యమన్నారు. హౌసింగ్ జేఈ సూరిబాబు మండలంలో ఇళ్ల నిర్మాణాల ప్రగతిని వివరించారు. దావనాపల్లిలోని గ్రామసభలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుందెరి రామకృష్ణ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇళ్ల నిర్మాణాలకు బిల్లులు చెల్లించాలని కోరారు. ఈవోపీఆర్డీ పాపారావు, ఉపసర్పంచ్ చిలకమ్మ, నాయకులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని కొమ్మికలో జరిగిన గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి ఆర్.పి.నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం విధించిన నిర్ణీత గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. నిర్మాణాలు దశల వారీగా పూర్తయితే బిల్లుల చెల్లింపుల త్వరితగతిన చేస్తారన్నారు.సచివాలయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకుడు అర్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: లబ్బర్తిలో జరిగిన గ్రామసభలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి మాట్లాడుతూ పీఎంఏవై–గ్రామీణ పథకంలో భాగంగా 2017–18 లో మంజూరైన శాశ్వత గృహ నిర్మాణాల యూనిట్ కాస్ట్ పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ప్రారంభించిన ఇళ్లకు నిధులు సరిపోక నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయమన్నారు. ఇళ్లు పూర్తి చేసుకోలేకపోయిన లబ్ధిదారులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. మంజూరైన ఇళ్లను వచ్చే ఏడాది మార్చి 31లోగా పూర్తి చేసుకోవాలని హౌసింగ్ అధికారి శ్రీనివాస్ కోరారు. నాయకులు పాల్గొన్నారు.